తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, ఫిబ్రవరి 26, 2026 | సంపుటి-2 సంచిక-68 పేజీలు-8

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- ప్రమాదాలు విధి కాదు, మన నిర్లక్ష్య ఫలితమే
- రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను కుంగదీస్తున్నాయి
- ప్రతి ప్రమాదం వెనుక ఓ కుటుంబం కన్నీరు
- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం
- రోడ్డు ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యత.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

3



### విద్యుత్, మంచినీరు, పరిశుభ్రత అంశాలకు
## ప్రథమ ప్రాధాన్యత

- బల్దియా పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు
- ప్రతి కాలనీలో పచ్చదనం పారిశుధ్యానికి పెద్దపీట
- ప్రతిరోజు సాయంత్రం నుండి తెల్లవారుజాము వరకు వీధి దీపాలు వెలగాల్సిందే
- అనధికార హోర్డింగులు తక్షణమే తొలగించండి
- ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించండి
- అమీన్పూర్, పటాన్ చెరు బల్దియా సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం



3



## రాజకీయ స్వార్థానికి రైతులను బలి చేస్తారా ?

రామాయంపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం పేరిట సాగుతున్న భూసేకరణ ఇప్పుడు రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. అభివృద్ధి పేరుతో భూములు తీసుకుంటూ, నష్టపరిహారం విషయంలో మాత్రం రైతుల నోట్లో మట్టి కొడుతున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రహదారుల విస్తీర్ణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సరైన విధంగా నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలం అవుతుంది.. అసలు రామాయంపేటకు బైపాస్ రోడ్డు అవసరమా అన్న చర్చ జరుగుతుంది.. జిల్లా కేంద్రమైన మెదక్లో కానీ, నర్సాపూర్ లో కానీ, లేని బైపాస్ రోడ్డు ఒక్క రామాయంపేటకు ఎందుకంటు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ రోడ్డు ఉండబట్టే తమ విలువైన భూములను గుంజుకునే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందనీ బాధితులు అన్నారు. బైపాస్ రోడ్డు పేరుతో రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజు కొనే ప్రయత్నాలు మొదలెట్టింది.

-రామాయంపేట, సిరి న్యూస్)

వివరాలు 2లో

- అభివృద్ధి పేరుతో నోట్లో మట్టి కొడతారా..
- బైపాస్ రోడ్డు రామాయంపేటకు అవసరమా ?
- అండగా ఉంటానన్న మెదక్ ఎంపీ ఏమయ్యారు ?
- న్యాయం చేయాలంటూ భూ నిర్వాసితుల వేడుకోలు..



## మెదక్ జిల్లాకు ఎస్ఎస్సీ మూల్యాంకన కేంద్రం మంజూరు

2



- దీర్ఘకాల పోరాటానికి ఫలితం
- ఎంపీ రఘునందన్ రావు కృషితో సాధ్యం : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు వెల్లడి

బీవీఆర్ఐటీలో మూడవ సారి
## ఈ బాజా పోటీలు
మెకానికల్ బాజా సే ఇండియా 2026, పోటీలు

5



- గత ప్రభుత్వం పదేళ్లు ఎందుకు కాలం వృథా చేసింది?
- 12 నెలల్లో పూర్తి చేసి చూపిస్తాం
- మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు

## ఎగ్జిట్-2 సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ

3







- అభివృద్ధి పేరుతో నోట్లో మట్టి కొడతారా..
- బైపాస్ రోడ్డు రామాయంపేటకు అవసరమా ?
- అండగా ఉంటానన్న మెదక్ ఎంపీ ఏమయ్యారు ?
- న్యాయం చేయాలంటూ భూ నిర్వాసితుల వేడుకోలు..

# రాజకీయ స్వార్థానికి రైతులను బలి చేస్తారా ?

**రామాయంపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** రామాయంపేట మండల కేంద్రంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నిర్మాణం పేరిట సాగుతున్న భూసేకరణ ఇప్పుడు రైతుల గుండెల్లో గుబులు రేపుతోంది. అభివృద్ధి పేరుతో భూములు తీసుకుంటూ, నష్టపరిహారం విషయంలో మాత్రం రైతుల నోట్లో మట్టి కొడుతున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. రహదారుల విస్తీర్ణంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సరైన విధంగా నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం విఫలం అవుతుంది.. అసలు రామాయంపేటకు బైపాస్ రోడ్డు అవసరమా అన్న చర్చ జరుగుతుంది.. జిల్లా కేంద్రమైన మెదక్లో కానీ, నర్సాపూర్ లో కానీ, లేని బైపాస్ రోడ్డు ఒక్క రామాయంపేటకు ఎందుకంటు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బైపాస్ రోడ్డు ఉండబట్టే తమ విలువైన భూములను గుంజుకునే ప్రయత్నాలు ప్రభుత్వం చేస్తుందనీ బాధితులు అన్నారు. బైపాస్ రోడ్డు పేరుతో రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజు కొనే ప్రయత్నాలు మొదలెట్టింది. ఇప్పటికి స్థానిక రెవెన్యూ అధికారులు భూములు తమకు అప్పగించి నష్టపరిహారం తీసుకోవాలని అందజేసింది. అసలు సమస్య ఏమిటంటే బైపాస్ రోడ్డు బాధితులకు సరైన విధంగా నష్టపరిహారం అందకపోవడమే.... ఈ విషయంలో రైతులకు న్యాయం చేస్తానని ముందుకు వచ్చిన మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ప్రస్తుతం సైలెంట్ అయ్యార న్న విమర్శలు వినపడుతున్నాయి.ఆయన గతంలో రామా యంపేటకు వచ్చి అధికారులతో సమావేశాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలిచారు.. రైతులకు సరైన విధంగా నష్టపరిహారం చెల్లించాల్సిందే నని ఆయన అధికారులకు స్పష్టంగా చెప్పారు. అయితే ప్రస్తుతం నోటీసులు ఇచ్చి, భూములు తమకు అప్పగించి చెక్కులను తీసుకెళ్లాలని రెవెన్యూ అధికారులు రైతులకు ఆదేశాలు ఇచ్చా రు. ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారం 2019లో గజం విలువ రూ.5,000గా ఉండగా, కోట్ల రూపాయల మార్కెట్ విలువ కలిగిన పట్టా భూములకు అదే ధర చూపించి వేలల్లో లెక్కలు కట్టి నష్టపరిహారం చెల్లించడం ఏమిటని రైతులు మండిపడుతున్నారు. బహిరంగ మార్కెట్లో వ్యవసాయ భూమి కోటి రూపాయలకు ఎకరా పలుకుతుండగా.. ప్రభుత్వం పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంది. ఇదేమిటని ప్రశ్నించిన రైతులకు సమాధానం చెప్పే నాయకుడు గానీ, అధికారులు లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు "అభివృద్ధి ముసుగులో బహిరంగ దోపిడీ జరుగుతోంది" అంటూ భూ నిర్వాసితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అండగా ఉంటామని మాటలు ఇచ్చిన రఘునందన్ రావు భూసేకరణ పూర్తయ్యే వరకు హామీలు ఇచ్చి, ఇప్పుడు నష్టపరిహారం అంశంపై నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల సమయంలో రైతు బాట పట్టిన నాయకులు, ఇప్పుడు రైతుల బాధలపై మౌనం వీరించడం విమర్శలకు దారితీస్తోంది. కోట్ల విలువైన భూములను చిల్లర ధరలకు కాజేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నప్పటికీ, అధికార పార్టీ నాయకులు గానీ, ప్రతిపక్ష నేతలు గానీ స్పందించకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది. భూ నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన వారే నిర్లక్ష్యం వహించడం రైతులలో ఆవేదనను మరింత పెంచుతోంది. అభివృద్ధి పేరుతో రైతుల హక్కులు హరించబడుతున్నాయా? లేక నిజంగానే సరైన నష్టపరిహారం చెల్లించబడుతోందా? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపైనా, ప్రజా ప్రతినిధులపైనా ఉంది. రైతుల కన్నీటి మీద నిర్మించే రోడ్లు ఎన్ని ఉన్నా, ఆ బాధల ముద్ర మాత్రం చెరగదని స్థానికులు ఘాటుగా వ్యాఖ్యానిస్తున్నారు.

# మెదక్ జిల్లాకు ఎస్ఎస్సీ మూల్యాంకన కేంద్రం మంజూరు

- దీర్ఘకాల పోరాటానికి ఫలితం
- ఎంపీ రఘునందన్ రావు కృషితో సాధ్యం : బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు వెల్లడి

**రామాయంపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాకు పదవ తరగతి (SSC) మూల్యాంకన కేంద్రం మంజూరు కావడం పట్ల జిల్లా వ్యాప్తంగా ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు స్పందిస్తూ, "ఇది మెదక్ జిల్లా ప్రజల దీర్ఘకాల కల. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగిన ప్రయత్నాలకు నేడు ఫలితం దక్కింది" అని పేర్కొన్నారు.

**గతంలో స్పందన రాక బాధ:**

నూతనంగా మెదక్ జిల్లా ఏర్పడినప్పటి నుండి పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేయాలని అనేకసార్లు నాటి ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లా కలెక్టర్, డీఈఓల దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రాలేదని రాగి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీ స్థాయిలో కూడా పలుమార్లు ప్రాతినిధ్యం చేసినా ఫలితం లేకపోయిందన్నారు.

**ఎంపీ పట్టుదలతో సాధించిన విజయము:**

అయితే మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావు ఈ అంశాన్ని వ్యక్తిగతంగా తీసుకుని, జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారులతో పలు మార్లు చర్చించారని తెలిపారు. అవసరమైన నివేదికలు సమర్పింపజేసి, ప్రభుత్వ దృష్టికి నేరుగా తీసుకెళ్లి, తక్షణమే మెదక్ జిల్లా కేంద్రంలో ఎస్ఎస్సి మూల్యాంకన కేంద్రం మంజూరు చేయాలని పట్టుబట్టారని చెప్పారు.గత విద్యా సంవత్సరంలోనే ఈ అంశంపై ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీ అమలు కావడానికి ఎంపీ గారి నిరంతర కృషి కారణమని పేర్కొన్నారు. "మాట ఇచ్చి నిలబెట్టుకున్న నాయకుడు రఘునందన్ రావు" అని రాగి రాములు కొనియాడారు.

**ఉపాధ్యాయులకు, విద్యార్థులకు లాభం:**

ఇప్పటివరకు మెదక్ జిల్లా ఉపాధ్యాయులు ఇతర జిల్లాలకు వెళ్లి మూల్యాంకన విధుల్లో పాల్గొనాల్సి వచ్చేదని, దీనివల్ల సమయం, వ్యయభారం పెరిగేదని చెప్పారు. ఇప్పుడు జిల్లా కేంద్రంలోనే మూల్యాంకన కేంద్రం ఏర్పడటంతో ఉపాధ్యాయులకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. అలాగే విద్యా పరంగా మెదక్ జిల్లా మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉందన్నారు.

**ఉపాధ్యాయ సంఘాల సహకారం:**





భారతీయ జనతా పార్టీకి అనుబంధంగా ఉన్న ఉపాధ్యాయ సంఘాలు, ముఖ్యంగా "తపస్" ప్రతినిధులు కూడా ఈ అంశంపై ఎంపీని పలుమార్లు కలసి విన్నవించుకున్నారని తెలిపారు. కార్యకర్తలకు ఇచ్చిన మాట ప్రకారం, ఎట్టి పరిస్థితుల్లోనూ మెదక్ జిల్లా కేంద్రంలో మూల్యాంకన కేంద్రం సాధిస్తానని చెప్పి ఆ మాట నిలబెట్టుకున్నారని అన్నారు.

**విద్యారంగ అభివృద్ధికి మైలురాయి:**

విద్యారంగంపై ప్రత్యేక మక్కువ కలిగిన రఘునందన్ రావు  స్వయంగా ఉపాధ్యాయుడిగా పనిచేసిన అనుభవంతోనే ఈ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నారని రాగి రాములు పేర్కొన్నారు. మెదక్ పట్టణాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ నిర్ణయం సాధ్యమైందన్నారు.

**జిల్లా తరపున కృతజ్ఞతలు:**

మెదక్ జిల్లా ప్రజల తరపున, ఉపాధ్యాయుల తరపున, బీజేపీ కార్యకర్తల తరపున ఎంపీ రఘునందన్ రావు గారికి హృదయపూర్వక నమస్కారాలు, అభినందనలు తెలియజేస్తున్నామని రాగి రాములు అన్నారు. ఈ మూల్యాంకన కేంద్రం ద్వారా మెదక్ జిల్లా విద్యా రంగంలో కొత్త దశలోకి ప్రవేశిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎగ్జిట్-2 సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ





- గత ప్రభుత్వం పదేళ్లు ఎందుకు కాలం వృథా చేసింది?
- 12 నెలల్లో పూర్తి చేసి చూపిస్తాం
- మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు

**రామచంద్రపురం (సిరి న్యూస్ 25):** ఔటర్ రింగ్ రోడ్ కొల్లూరు ఎగ్జిట్ నెంబర్-2 వద్ద కొన సాగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధ వనేని రఘునందన్ రావు పరిశీలించారు. పనుల పురోగతిని కాంట్రాక్టర్లతో సమీక్షించి, నిర్ణయిం చిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గత పదేళ్లుగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజలు నిత్యం గంటల తరబడి ట్రాఫిక్‌లో ఇరు క్కుపోతుంటే, అప్పటి ప్రజాప్రతినిధులు ఎందు కు స్పందించలేదు? ముఖ్యమంత్రి వస్తే రాత్రికి రాత్రే వంద అడుగుల రోడ్డు వేయగలిగిన వారు, ప్రజలకు అవసరమైన ఎగ్జిట్ రోడ్లను ఎందుకు వేయలేదు?” అని ప్రశ్నించారు. 2024 జూన్‌లో ఎంపీగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రైల్వే అధికారులతో సమీక్షలు ప్రారంభించామని తెలిపారు. రైల్వే జీఎంతో గట్టిగా చర్చించి ఆరు నెలల గడువు విధించామని, స్పందించని పాత కాంట్రాక్టర్‌ను తప్పించి రీటెండర్ ప్రక్రియ ద్వారా కొత్త కాంట్రాక్టర్లను నియమించామని వెల్లడించారు. ఫలితంగా రెండు స్టీల్ రైల్వే బ్రిడ్జిల నిర్మాణం పూర్తయిందన్నారు. సర్వీస్ రోడ్ల నిర్మాణంలో ఆలస్యానికి ప్రధాన కారణమైన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రూ.25 కోట్ల వ్యయంతో పనులను పునఃప్రారంభించా మని, ఈ క్రమంలో HMDA అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి ఒత్తిడి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎగ్జిట్-2 పరిసర గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించే ఐటీ ఉద్యోగులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ సమ స్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని చర్యలు తీసుకున్నామని చెప్పారు. 2026 జనవరి 1 నుంచి సమగ్ర కార్యాచరణ అమల్లో ఉందని, 2026 డిసెంబర్ 31ను కట్‌ఆఫ్ తేదీగా నిర్ణయించామని స్పష్టం చేశారు. ఆ లోపు ఎంట్రన్స్-ఎగ్జిట్ సర్వీస్ రోడ్లు, అప్రోచ్ రోడ్లు, రిటైనింగ్ వాల్స్ సహా అన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం కాంట్రాక్టర్లు వేగంగా పనులు కొనసా గిస్తున్నారని తెలిపారు. “ప్రజలు నాపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తున్నాను. పదేళ్లు నిలిచిపోయిన పనిని పన్నెండు నెలల్లో పూర్తి చేసి చూపిస్తాం” అని ఎంపీ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు రాంబాబు గౌడ్ , శంషాబాద్ రాజు, రాజేందర్ రెడ్డి, నరసింహా రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, కోటే రవి, నరసింహా, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్, మంచినీరు, పరిశుభ్రత అంశాలకు ప్రథమ ప్రాధాన్యత

- బల్దియా పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛ జలాలు
- ప్రతి కాలనీలో పచ్చదనం పారిశుధ్యానికి పెద్దపీట
- ప్రతిరోజు సాయంత్రం నుండి తెల్లవారు జాము వరకు వీధి దీపాలు వెలగాల్సిందే
- అనధికార హోర్డింగులు తక్షణమే తొలగించండి
- ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించండి
- అమీన్పూర్, పటాన్ చెరు బల్దియా సర్కిల్ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం

**పటాన్ చెరు , ఫిబ్రవరి 25, (సిరి న్యూస్):** నూతనంగా ఏర్పాటైన పటాన్ చెరు, అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోని ప్రతి కాలనీలో విద్యుత్, మంచి నీరు, పారిశుద్ధ్యం అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకు అనుగుణంగా ఆయా శాఖల ఉన్నతాధికారులు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పటాన్ చెరు, అమీన్పూర్ సర్కిల్ బల్దియా అధికారులు, హెచ్ఎండబ్ల్యూఎస్, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సర్కిల్ ల పరిధిలో గల తెల్లాపూర్, ముత్తంగి, పటాన్ చెరు , జెపి కాలనీ, అమీన్పూర్, బీరం గూడ, రామచంద్రాపురం, భారతి నగర్, బొల్లారం డివిజన్ లో పరిధిలో చేపడు తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. రాబోయే వేసవి కాలానికి అనుగుణంగా రెండు సర్కిళ్ల పరిధి లోని ప్రతి కాలనీకి మంచినీరు ఇబ్బంది లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం స్వచ్ఛ జలాలు అందించేలా కొత్త పైపు లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన పక్షంలో నూతన సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పచ్చదనం పారిశుద్ధ్య అంశంపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి కాలనీలో తప్పనిసరిగా రోడ్లు శుభ్రపరచడంతో పాటు, విధిగా చెత్తను సేకరించే లా చూడాలని కోరారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏర్పాటుచేసిన హోర్డింగులను తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుండి ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభించాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అందించినట్లు అవుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులు సైతం కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిద్దామని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు ప్రదీప్ కుమార్, జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ జిఎం శ్రీనివాస్, విద్యుత్ శాఖ డీఈ భాస్కరరావు, తహసిల్దార్లు వెంకటేష్, సరస్వతి, శానిటేషన్ డిఈ కృష్ణవేణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

- ప్రమాదాలు విధి కాదు, మన నిర్లక్ష్య ఫలితమే
- రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను కుంగదీస్తున్నాయి
- ప్రతి ప్రమాదం వెనుక ఓ కుటుంబం కన్నీరు
- ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం
- రోడ్డు ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యత.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



**మెదక్ ఫిబ్రవరి 25(సిరిన్యూస్) :** రోడ్డు ప్రమాదాలు నివారించడం, ప్రమాదాల్లో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన “అరైవ్ ఆలైవ్” రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు. బుధవారం మెదక్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకూ ఆందోళనకరంగా మారుతున్నాయని అన్నారు. భారతదేశంలో ప్రతి రోజు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, గత సంవత్సరం దేశ వ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందగా, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు. మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది ప్రాణాలు కోల్పోయి, 631 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమే కాదని, ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 60 శాతం ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని అన్నారు. ప్రమాదాలకు ప్రధాన కారణం అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అంశాలను జిల్లా ఎస్పీ వివరించారు. ప్రతి సంవత్సరం నమోదయ్యే హత్యల సంఖ్యతో పోలిస్తే, రోడ్డు ప్రమాదాలు ఎన్నో రెట్లు ఎక్కువ ప్రాణాలను తీసుకుంటున్నాయని, ఇది ప్రజల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోందని అన్నారు. ప్రముఖుల కుటుంబాలు కూడా రోడ్డు ప్రమాదాల బాధను అనుభవిస్తూనాయని, ప్రమాదాల ముందు ఎవరూ అతీతులు కారు అనే విషయాన్ని ఇది స్పష్టం చేస్తోందని తెలిపారు. ఇటీవల శంకర్‌పట్ మండలంలో ఒకే బైక్ ప్రమాదంలో నలుగురు మృతి చెందిన ఘటన సమాజానికి గట్టి హెచ్చరికగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ, ద్విచక్ర వాహనాలు నడిపే రైడర్, పిలియన్ ఇద్దరూ ఐ ఎస్ ఐ ప్రమాణిత హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని సూచించారు. అలాగే అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయరాదని, ఎడమ వైపు నుంచి ఓవర్టేక్ చేయకూడదని, మైనర్లు డ్రైవింగ్ చేయరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు విధి కాదని, మన నిర్లక్ష్య ఫలితమేనని స్పష్టం చేస్తూ, మన కుటుంబాల భద్రత కోసం, మన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎస్పీ కోరారు. చివరగా విద్యార్థులతో రోడ్డు భద్రత అవగాహనా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐ మహేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పార్టీల కతీతంగా రామాయంపేట అభివృద్ధికి కృషి చేస్తా



- ఎమ్మెల్యే సహకారంతో ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తా
- అభివృద్ధి విషయంలో అన్ని పార్టీల సహకారం అవసరం
- యాదవ సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు ఘనంగా సన్మానం
- రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య గుప్తా

**రామాయంపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపల్ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య గుప్తా అన్నారు. బుధవారం రామాయంపేట మల్లికార్జున స్వామి దేవాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు మున్సిపల్ నూతన పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వామివారికి చైర్మన్ తో పాటు పాలక వర్గం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య మాట్లాడుతూ రామాయంపేట పట్టణ అభివృద్ధిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు సహకారంతో సాధిస్తామన్నారు. జిల్లాలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. ప్రతి వార్డుకు సమాన నిధులు కేటాయిస్తూ పారదర్శక పాలన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, గుగులోతు రవి, చౌదరి చరిత, మద్దెల మాధవి, ప్రవీణ్ కుమార్, నాయకులు సరాఫ్ యాదగిరి, పోచమ్మల గణేష్, యాదవ సంఘం అధ్యక్షులు గాయంతి కుమార్ నాయకులు బసన్నపల్లి రాజు, అన్నమైన పోచయ్య, గాయంతి మల్లయ్య ఎర్రగొల్ల రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



**కొల్చారం ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్ తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రంగంపేటలో రంగనాయక స్వామి ఉత్సవాలు





**కొల్చారం, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** కొల్చారం మండలంలోని రంగంపేటలో 17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలువబడ్డ రాని శంకరమ్మ దత్తపుత్రుడైన సదాశివరెడ్డి కాలంలో ఆలయం నిర్మించబడినదిగా చరిత్ర ద్వారా తెలియ వస్తుంది. ఇక్కడి స్వామివారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామి వారిని హోలీ ఉండడం కనిపిస్తుంది. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకు వచ్చి అఖండ దీపములచే స్వామివారిని నెల కొల్పారు నేటి నుంచి మూడు రోజులపాటు నిత్య హోమం జరగనుంది. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజారుల ద్వారా పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. నేడు గణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తు హోమం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుంది. 27న శుక్రవారం వేద పారాయణం ద్వారా తోరణ, విష్ణు సహస్ర పారాయణం పూజాది కార్యక్రమాలు. 28న శనివారం ధ్వజ కుంభ ఆరాధన, మహా పూర్ణాహుతి, విగ్రహ మూర్తి స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.

# పాలాభిషేకం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు



**తూప్రాన్ ఫిబ్రవరి 25 సీరి న్యూస్** తూప్రాన్ మండలం లో ని హల్ది వాగు లోకి కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి నీరు వదలడంతో హల్ది వాగు పై ఉన్న చెక్ డ్యాములు నిండి పొర్లడంతో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తుంకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి చిత్రపటాలకు కిష్టాపూర్ చెక్ డ్యాం వద్ద పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులకు రైతులు కిష్టాపూర్ సర్పంచ్ హిమబిందు శ్రీశైలం మున్సిపల్ మాజీ చైర్మన్ నందాల శ్రీనివాస్ కౌన్సిలర్లు బొడ్డు జోష్ణ వేణు రాముని గారి స్వప్న నాగరాజు గౌడ్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ అనిల్ కుమార్ అప్సర్ సర్గల నర్సింలు షరీఫ్ ఉమర్ వెంకట్ రాములు మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు

# నూతన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ను సన్మానించిన ఆర్పీలు



**తూప్రాన్ ఫిబ్రవరి 25 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం ఏర్పాటు అయిన తర్వాత బుధవారం రోజు చైర్మన్ బొంది రజిని రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి కౌన్సిలర్స్ రాధా కుమారి లక్ష్మి లను మున్సిపల్ కార్యాలయంలో ఆర్ పి లు శాల్వాలతో సన్మానించారు.. ఆర్ పి లు జ్యోతి రెడ్డి బాలమణి శ్యామల స్రవంతి విజయ రెడ్డి మమత సంపూర్ణ మహిళలు పాల్గొన్నారు

# చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**నర్సాపూర్ ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలోని రాయరావు చెరువులో బుధవారం గుర్తు తెలియని మృతి దేహం కనిపించడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతి దేహాన్ని పరిశీలించగా మృతి దేహం ఉబ్బినట్టుగా ఉండడంతో గుర్తు పట్టలేని స్థితిలో ఉన్నారు సుమారుగా అతని వయసు 40-45 సంవత్సరా లు 5 అడుగుల ఎత్తు చామన ఛాయ రంగులో ఎరుపు రంగు చెక్స్ చుక్క నలుపు రంగు ప్యాంటు ధరించి ఉంది గుండు చేసి ఉంది. ఈ మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీ రూమ్ లో పెట్టామని మృతి దేహానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు..



**తూప్రాన్ ఫిబ్రవరి 25 సిరి న్యూస్** తూప్రాన్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు బుధవారం రోజు సబ్బులు ఆయిల్ డబ్బాలను మున్సిపల్ చైర్మన్ బొంది రజని రాఘవేందర్ గౌడ్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి అందజేశారు ఏడాదికి ఉపయోగించే సబ్బులు ఆయిల్ అందజేసినట్లు తెలిపారు.. కౌన్సిలర్లు బొడ్డు రాధాకుమారి మునిరాతి లక్ష్మి, చెలిమల రాములు జైపాల్ నాయక్ బైరం సత్యలింగం మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు



మండల పరిధిలో గల నాగసానిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య భవిష్యత్తు అని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలన్నారు. 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. పాపన్నపేట్ (సిరి న్యూస్):





## బీవీఆర్ఐటీలో మూడవ సారి

# ఈ బాజా పోటీలు

- మెకానికల్ బాజా సే ఇండియా 2026, పోటీలు
- 19వ జాతీయ స్థాయి ఇంజినీరింగ్ బగ్గిల పోటీలు
- దక్షిణ భారతదేశంలో బి వి ఆర్ ఐ టి లో వరుసగా మూడవసారి నిర్వహణ
- పాల్గొన్న వివిధ రాష్ట్రాల విద్యార్థులు

**నర్సాపూర్, ఫిబ్రవరి 25, (సిరి న్యూస్) :** దేశవ్యాప్తంగా ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే 19వ ఎడిషన్ బాజా సే ఇండియా 2026, మెకానికల్ బాజా విభాగం ఆధ్వర్యంలో బుధవారం నర్సాపూర్ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. దక్షిణ భారత దేశంలో వరుసగా మూడు ఎడిషన్లను నిర్వహించిన ఏకైక విద్యాసంస్థగా గుర్తింపు పొందింది. క్యాంపస్ ప్రత్యేకంగా నిర్మించిన ATV ట్రాక్ , గోకార్టింగ్ ట్రాక్ ఉన్నాయి. సస్పెన్షన్, బ్రేకింగ్, క్సిలరేషన్ మాన్యువర బిలిటీ పరీక్షల కోసం రూపొందించిన ఈ ట్రాక్లు దేశంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉన్న అరుదైన ఆటోమోటివ్ పరీక్షా సదుపాయాలు ఉన్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె ఎన్ టి యు హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. అంతర్గత దహన యంత్రాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారుతున్న నేటి యుగంలో, అభివృద్ధి చెందుతున్న EV టెక్నాలజీల చుట్టూ ఉన్న అనిశ్చితుల గురించి వివరించారు AI అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల ప్రభావంతో వేగంగా మారుతున్న ప్రకృతి దృశ్యంలో, విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని చెప్పారు. BAJA వంటి కార్యక్రమాలు విద్యార్థుల బహిర్గతం, విశ్వాసాన్ని పెంపొందించడం కంపెనీలు చురుకుగా కోరుకునే నైపుణ్యాల అభివృద్ధికి గణనీయంగాదోహదపడతాయని ఆయన అన్నారు బాజా సే ఇండియా, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పోటీ అనుభవాత్మక విద్యకు జాతీయ వేదికగా ఉంది పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరుస్తూ, భవిష్యత్ మొబిలిటీ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో బాజా సే ఇండియా ట్రైలర్ టీజర్ ప్రదర్శించబడింది. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో సాంకేతిక ప్రతిభను ఎలా పెంపొందిస్తుందో వివరిస్తూ ఈ వీడియోలు కార్యక్రమానికి బలమైన నేపథ్యాన్ని అందించాయి. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సం మాట్లాడుతూ "మా విద్యాసంస్థలో సాంకేతిక విద్యాభివృద్ధి వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాం. వరుసగా మూడో సంవత్సరం బాజా సే ఇండియా నిర్వహించడం మా గౌరవం. యువ ఇంజినీర్లు నేర్చుకుని, సృజనాత్మకతను ప్రదర్శించి, ప్రతిభను చాటుకునే వేదికగా ఈ పోటీ నిలుస్తుంది" అని అన్నారు. టైటిల్ స్పాన్సర్ ప్రతినిధిగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ - రిటైల్, నిజామాబాద్, BPCL వారు మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంత ముఖ్యం అని అన్నారు అరుణ్ జౌరా మాట్లాడుతూ, సుస్థిరత, భద్రత, ఆవిష్కరణలపై తమ సంస్థ కట్టుబాటును వివరించారు విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని వాస్తవ జీవిత సవాళ్లకు అన్వయించుకునే వేదికగా mBAJA నిలుస్తుందని అన్నారు. లలిత పాత్ర, కోకన్వీనర్, బాజా సే ఇండియా, వారు మాట్లాడుతూ పోటీలో వైవిధ్యం, సమగ్రతకు ప్రాధాన్యతనిచ్చే చర్యలపై వివరించారు. ఇది కేవలం సాంకేతిక నైపుణ్యాలనే కాకుండా నాయకత్వ లక్షణాలు జట్టు సహకారాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. సయ్యద్ అలీ కన్వీనర్, బాజా సే ఇండియా 2026, HR మీట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ వేదిక ద్వారా కంపెనీలు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించగలుగుతున్నాయని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన పెరుగుతోందని తెలిపారు. మెకానికల్ బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ తన మార్గదర్శకాల ప్రకారం ఈ కార్యక్రమం చాలా సజావుగా సాగుతోంది.




**27 జట్లతో ప్రారంభమైన నేడు 200కి పైగా జట్లు పోటీ పరిమాణం, లక్ష్యాలు**

బాజా సే ఇండియా ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతి గది బయట అనుభవాత్మక విద్యను అందించే జాతీయ స్థాయి పోటీ. అమెరికాలో SAE ఇంటర్నేషనల్ ద్వారా ప్రారంభమైన మినీ బాజా SAE నమూనాను అనుసరించి, భారత్ లో బాజా సే ఇండియా గా అభివృద్ధి చెందింది. దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల విద్యార్థులు జట్లుగా కలిసి ఒక ఆల్-టెరైన్ వాహనాన్ని రూపకల్పన చేసి, డిజైన్ చేసి, తయారు చేసి, స్టాటిక్, డైనమిక్ , నాలుగు గంటల ఎండ్యూరెన్స్ పరీక్షల ద్వారా తమ ప్రతిభను నిరూపిస్తారు. 2007లో కేవలం 27 జట్లతో ప్రారంభమైన ఈ పోటీ, నేడు 200కి పైగా జట్లతో బహుళ విభాగాలుగా విస్తరించింది. ప్రస్తుతం mBAJA (ఇంటర్నల్ కంబషన్), eBAJA (ఎలక్ట్రిక్), hBAJA (హైడ్రోజన్/CNG), a BAJA (ఆటోనమస్) విభాగాలుగా నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల కళాశాల విద్యార్థులు తోపాటు బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె, శ్రీ మనోనిత్ సింగ్ అన్ని విభాగాధిపతులు, డీన్‌లు ఆతిథ్య సంస్థ ప్రతినిధులు, పరిశ్రమ భాగస్వాములు సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు..






Published by Badhe Jayasree on behalf of Siri Media. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : 9697889922. E-Mail : siridailynews@gmail.com.

# సైనిక్ భవన్ ఏర్పాటుకు కృషి చేయండి



- ఎంపీ రఘునందన్ రావుకు మాజీ సైనికుల విజ్ఞప్తి

**రామచంద్రపురం (సిరి న్యూస్ 25):** సంగారెడ్డి జిల్లా మాజీ సైనికులుతెల్లాపూర్లో ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి, ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సంగారెడ్డిలో సైనిక్ భవన్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించి భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించారు. దేశ సేవలో కీలక పాత్ర పోషించిన మాజీ సైనికులకు శాశ్వత కేంద్రం అవసరమని వారు వివరించారు. సమావేశాలు, సంక్షేమ కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సైనిక్ భవన్ అత్యవసరమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రత్యేక భవనం లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వారి వినతిని సమగ్రంగా విన్న ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి స్థల కేటాయింపుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే భవన నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుంచి అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని స్పష్టం చేశారు. మాజీ సైనికుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సంగారెడ్డి జిల్లా మాజీ సైనిక విభాగం ఉపాధ్యక్షుడు మల్లేపల్లి రాజేందర్ రెడ్డి, విఠల్ రెడ్డి, చంద్రమోహన్, సేవియర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ సైనికుల విజ్ఞప్తిపై ఎంపీ ఇచ్చిన హామీతో జిల్లా మాజీ సైనికుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి



**రామచంద్రాపురం(సిరి న్యూస్ 25):** భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనను మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. బొంబాయి కాలనీ రైతు బజార్ టెండర్ ప్రక్రియలో సింగిల్ బిడ్ వచ్చిన షాపులను అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయించాలని కోరారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకుని నిరాశకు గురైన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. అలాగే టెండర్‌లో పొందుపరచని 22 షాపులను మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు ఆర్థికంగా బలహీన మహిళలకు కేటాయించాలని, మిగతా 33 షాపులకు త్వరగా టెండర్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. బొంబాయి కాలనీ కమ్యూనిటీ హాల్‌కు స్థానికులకు అనుకూలంగా ధర నిర్ణయించాలని, అలాగే ఆర్.వి. కర్ణన్ ఆమోదించిన ఎంఎంటీఎస్ నుంచి అన్నమయ్య ఎన్‌క్లేవ్ వరకు బీటీ రోడ్డు పనులను వేగవంతం చేయాలని కోరారు. అదనంగా అమీన్‌పూర్ సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రాపురం ఎంఫీడీవో కార్యాలయానికి మార్పిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ సృజన సమస్యలను సానుకూలంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



- సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర మరింత పెరగాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**అమీన్ పూర్, ఫిబ్రవరి 25 (సిరిన్యూస్)** సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమని.. రాబోయే రోజుల్లో వారి పాత్ర మరింత పెరగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని.. సంపూర్ణ విశ్వాసంతో పరీక్షలు రాయాలని కోరారు. గత దశబ్ద కాలంగ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు..సొంత నిధులతో పరీక్ష సామాగ్రి తో పాటు మోటివేషనల్ తరగతులు నిర వ్యహిస్తున్నామ ని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు కృష్ణ, గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాములు, బిజిలీ రాజు, నాయకులు శ్రీకాంత్, దాసు, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్, యాదగిరి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సోమ్లు నాయక్, క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు రాజు, ప్రశాంత్ వర్మ, రాము, రామరాజు, కె వి ఎస్ ఎన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరి పంపిణి




**రాయికోడ్, ఫిబ్రవరి 25(సిరిన్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రధాన దాత స్వప్న ప్రియ, టీం విజన్ వారి ఆర్థిక సహాయంతో, ఉపాధ్యాడు నర్సింలు ప్రత్సాహకంలో ఎగ్జామ్ ప్యాడ్ లు స్టేషనరి సామాగ్రి ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా చెర్ల రాయిపల్లి గ్రామ సర్పంచ్ కాశీ బస్వరాజ్ పాటిల్ వారిని అభినందించారు. టీమ్ విజన్ బృందం రాయికోడ్ మండలం, కర్చల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలలో చదువుతున్న సుమారు 300 మంది విద్యార్థులకు బుధవారం ఎగ్జామ్ ప్యాడ్స్, స్టేషనరి ని పంపిణీ చేశారు. గతంలో హస్నాబాద్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి, ప్రస్తుతం బదిలీపై వెళ్లిన కె. నరసింహులు విద్యార్థుల పట్ల ఉన్న అభిమానం తో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గత 15 సంవత్సరాలుగా టీం విజన్ వారు అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతి సంవత్సరం అనేక పాఠశాలలో స్టేషనరీ పంపిణీ చేసి పేద విద్యార్థులకు చేయూతనిస్తున్నారు. టీం విజన్ అధ్యక్షుడు ప్రసాద్,కర్చల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.నరసింహులు చేతుల మీదుగా కార్యక్రమాన్ ని నిర్వహించగా, రమేష్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టీం విజన్ బృందానికి ఉపాధ్యాయుడు నరసింహులు కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన ధాత స్వప్నప్రియ టీమ్ విజన్ సభ్యులు ప్రసాద్ , శ్రీకాంత్, , గిరిష్ , శేఖర్ బృందానికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# పర్యాటక ప్రాంతంగ తీగలనాగరం చెరువు



**అమీన్ పూర్, ఫిబ్రవరి 25, (సిరి న్యూస్)** బీరంగూడ డివిజన్ పటేల్ గూడ పరిధిలోని తీగలనాగరం చెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే బండ్ పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సమైక్య భవన నిర్మాణాన్నికి భూమి పూజ



**సదాశివపేట. ఫిబ్రవరి 25. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని నగ్సన్ పల్లి గ్రామంలో మహిళ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణం సర్పంచ్ కాశీపురం రవికుమార్ భూమి పూజ నిర్వహించడం జరిగింది. కావున సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ఈ యొక్క నిధులు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని, ఈ యొక్క నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామ అభివృద్ధి విషయంలో అందరూ కూడా పార్టీలకతీతంగా కలిసి రావాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష, ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్, పంచాయతీ వార్డు మెంబర్లు రవి, లత, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నరసింహా గౌడ్, మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డ్ మెంబర్లు, డ్వాక్రా మహిళలు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవాలు ప్రారంభం



- **24 నుంచి 26 వరకు వైభవంగా వైదిక కార్యక్రమాలు**
- **చండీ హోమంతో ముగింపు**
- **మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు**

**రామాయంపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో పునర్నిర్మించిన ఆలయంలో మూడు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవాలు ఫిబ్రవరి 24న ప్రారంభమై 26వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ వేడుకలకు గౌరవ అతిథిగా శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఆయన సాన్నిధ్యంలో వేదపండితులు వేద మంత్రోచ్చారణలతో హోమాలు నిర్వహించారు.

**కార్యక్రమాల విశేషాలు:**

**ఇంతవరకు**

గణపతి పూజ, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠ, వాస్తు శాంతి, ప్రత్యేక హోమాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం దేవతా ఆహ్వానం, హారతులు నిర్వహించారు. తాజాగా (బుధవారం) నవగ్రహ పూజలు, ప్రత్యేక అర్చనలు, భజనలు, సత్సంగ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు మంగళకలశాలతో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం నాడు మహా పూర్ణాహుతితో చండీ హోమం, కలశాభిషేకం, మహా మంగళహారతి, అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం: మూడు రోజుల పాటు కోమటిపల్లి గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. దేవాలయాన్ని విద్యుత్ దీపాలు, తోరణాలతో అలంకరించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేస్తున్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, దేవాలయ పునర్నిర్మాణం గ్రామ ఐక్యతకు నిదర్శనమని తెలిపారు. భక్తుల సహకారంతో మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. శ్రీ భక్తాంజనేయ స్వామివారి కృపతో గ్రామానికి శాంతి, సుభిక్షాలు కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు..గురువారం నాడు మల్కాజ్గిరి బాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాటు రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, కౌన్సిలర్ లు గజవాడ



నాగరాజు, దేవుని రంజిత్, బైరం స్వప్న ,పార్టీ నాయకులు సరాపు యాదగిరి,పోచమ్మల గణేష్, పిట్ల ప్రకాష్, రమేష్ రెడ్డి, అమర్సేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ లో టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ సెంటర్ ఏర్పాటు

- **ఎమ్మెల్యే రోహిత్ రావ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయ సంఘాల నేతలు**

**మెదక్ ప్రతినిధి, పిబ్రవరి 25(సిరి న్యూస్)** మెదక్ జిల్లా ఉపాధ్యాయుల చిరకాల కోరిక అయిన టెన్త్ స్పాట్ వ్యాల్యూవేషన్ ను ఏర్పాటు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల బుధవారం ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.గత కొంత కాలంగా జిల్లాలోని పిఆర్టీయూ, ఎస్టియు,తపస్, టీపీటీఎఫ్ సంఘాల నేతలంతా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే విద్యా శాఖ అధికారులతో మాట్లాడి మెదక్ జిల్లా కేంద్రానికి టెన్త్ స్పాట్ వ్యాల్యూవేషన్ సెంటర్ ను మంజూరు చేయించారు. మెదక్ లోని సిద్దార్థ్ మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసేందుకు విద్యా శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావ్ కు జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల నేతలు సతీష్ రావ్,సామ్య నాయక్, రాజగోపాల్ గౌడ్, నరేష్, కొంగోటి యాదగిరి, వెంకట్రామి రెడ్డి,ఎల్లం, సిద్ధు,మెంగర్తి ప్రణీత్, నర్సింగ్ రావ్ లు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో బిహెచ్ఈఎల్ లో ఉండటంతో టీచర్లు అనేక ఇబ్బందులు పడ్డారని వారు గుర్తు చేశారు.ఎమ్మెల్యే కృషితో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా, ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యూవేషన్ లు ఏర్పాటు అయ్యాయని మెదక్ ప్రాంత విద్యాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు.



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**రామాయంపేట, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట మండలం ఝాన్సీ లింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ.... స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా విద్యార్థులు జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఉపాధ్యాయులుగా భానుచందర్. కలెక్టర్గా సతీష్ జిల్లా విద్యాధికారిగా అఫ్రీన్ బేగం. మండల విద్యాధికారిగా రాము.ఏ ఏ ఎం ఓ గా సంజన ఉపాధ్యాయులుగా శ్రీజ. శ్రీ నిత్య. సింధు. అఖిల. సంజన నిఖిత. నందిని. రజిత. పవిత్ర. స్పందన. నవీన్. మధు. రామ్ చరణ్. శ్రీకాంత్ గణేష్. వర్షిని రెడ్డి. వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరాజు గౌడ్ ఉపాధ్యాయులు. సుదర్శన్ వెంకటేష్. దేవేందర్. రమేష్ రామ్ కుమార్. శ్రీనివాస్ గోపాలు. పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**పాపన్నపేట్ ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి నామాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.ఏఎస్సై దేవిదాస్ కథనం మేరకు...గ్రామానికి చెందిన గనాజిగారి నర్సింలు(49) వ్యవసాయం చేసుకుంటూ జీవితం సాగిస్తున్నాడు.పొలం వద్ద పనుల కోసం బుధవారం ఉదయం ఇంటి నుంచి పొలం వద్దకు వెళ్లాడు.పొలంలో అడవి పందుల కోసం రక్షణగా ఏర్పాటు చేసిన కరెంటు తీగకు తగిలి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో సమీపంలో ఉన్న పొలాల వద్ద ఉన్న స్థానికులకు ఫోన్ చేయగా అక్కడికి వెళ్లి చూడగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెంది ఉన్నాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి భార్య బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

# గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం

**పటాన్ చెరు, పిబ్రవరి 25, (సిరి న్యూస్):** హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా పాడారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రేరేపించిన, జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల భక్తికి ప్రతీకగా నిలిచిన జనాదరణ పొందిన కూర్పుకు ఈ కార్యక్రమం ద్వారా నివాళులర్పించారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన దేశవ్యాప్త ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలను నవంబర్ 2025 నుంచి నవంబర్ 2026 వరకు ఏడాది పొడవునా జాతీయ గీతం స్మారకోత్సవం నిర్వహిస్తున్న విషయం విదితమే. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారతస్వం, దేశభక్తి పట్ల తమ గౌరవాన్ని పునరుద్ఘాటిస్తూ గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్

**రాయికోడ్, ఫిబ్రవరి 25(సిరిన్యూస్):** మండల పరిధిలోని నాగ్వార్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ లక్ష్మణ్ సోదరుడు ప్రవీణ్ మేఘన వివాహ వేడుకల్లో బుధవారం ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందు స్వీకరించి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయికుమార్, మునిపల్లి ప్రధాన కార్యదర్శి శశి కుమార్, రాయికోడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీ వరం వైస్ చైర్మన్ తుకారం మాజీ ఎంపిటిసి నిరంజన్, సర్పంచ్ లు, నరేష్, మారుతి, మండల నాయకులు రాములు, పండరి చింటూ, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్‌లో సత్తా చాటిన భెల్ యువ ప్రతిభ




**రామచంద్రపురం(సిరి న్యూస్ 25):** రాష్ట్ర స్థాయి క్రీడా వేదికపై భెల్ యువ క్రీడాకారుడు జి. శ్రీ అక్షయ్ తన ప్రతిభను మరోసారి రుజువు చేశాడు. సీఎం కప్ టోర్నమెంట్ రెండో దశలో రెండు బంగారు, ఒక కాంస్య పతకాలు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నాడు. స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సరూర్ నగర్ లో నిర్వహించిన పోటీల్లో శ్రీ అక్షయ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. చిన్న వయస్సులోనే క్రమశిక్షణతో సాధన చేస్తూ, పోటీ దశల్లో స్థిరమైన ప్రదర్శనతో పతకాలు సాధించడం విశేషం. భెల్‌లోని "స్కేట్ నైన్ అకాడమీ"లో కోచ్ విట్టల ఉప్పులూరి వద్ద గత పదేళ్లుగా శిక్షణ పొందుతున్న శ్రీ అక్షయ్, కఠిన సాధనతో తన ప్రతిభను పదును పెట్టుకున్నాడు. ప్రస్తుతం వికాస్ ది స్కూల్ లో 11వ తరగతి చదువుతున్నాడు. చదువుతో పాటు క్రీడల్లోనూ సమాన ప్రతిభ కనబరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. గతంలో రోలరు స్కేటింగ్ ఫెడరేషన్ అఫ్ ఇండియా మరియు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తెచ్చాడు. ఈ విజయంతో పాఠశాల ప్రిన్సిపల్ కొల్లి పద్మ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. భెల్ అకాడమీ వద్ద కోచ్‌లు, తోటి క్రీడాకారులు ఘనంగా సత్కరించారు. "శ్రీ అక్షయ్ సాధించిన ఈ విజయం ఆరంభం మాత్రమే. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం" అని కోచ్ విట్టల ఉప్పులూరి పేర్కొన్నారు. భెల్ నుంచి వెలుగులోకి వస్తున్న ఈ యువ క్రీడా ప్రతిభ రాష్ట్ర క్రీడారంగానికి కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది

# స్వయం ఉపాధితోనే ఉజ్వల భవిష్యత్తు



**గుమ్మడిదల రూరల్ , ఫిబ్రవరి 25 ( సిరి న్యూస్) :** యువత కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి రంగంలో ముందడుగు వేయాలని, అప్పుడే అభివృద్ధి మార్గంలో తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోగలరని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు గుమ్మడిదల మండల కేంద్రంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మడిదలకు చెందిన ఆంజనేయులు, ఆనంద్ అనే యువకులు స్వయం ఉపాధి కింద కొనుగోలు చేసిన నూతన ఆటోలను గోవర్ధన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో సొంతంగా ఎదగాలనే సంకల్పం ఉన్నవారికి అవకాశాలు మెండుగా ఉన్నాయి. స్వయం ఉపాధి అనేది కేవలం ఒక వ్యక్తి ఆర్థిక ఎదుగుదలకే కాకుండా సమాజ ప్రగతికి కూడా దోహదపడుతుంది. కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని యువత అటువంటి ధైర్యంతో ముందుకు సాగాలి అని పేర్కొన్నారు.. మండల యువతకు అండగా ఉంటామని కష్టపడి పనిచేసి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద భాస్కర్ రెడ్డి ఆకుల సత్యనారాయణ పొన్నాల శ్రీనివాస్ రెడ్డి సూర్యనారాయణ ఆటో యూనియన్ అధ్యక్షుడు శివ దాసరి బుచ్చయ్య నవీన్ యాదవ్ విగ్నేష్ గౌడ్ స్థానిక నాయకులు యువకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

- **మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని కుమార్ గౌడ్**
- **వార్డు కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి**



**గుమ్మడిదల రూరర్ , ఫిబ్రవరి 25 ( సిరి న్యూస్)** తాగునీటి ఇబ్బందులు కలగకుండా గుమ్మడిదల మున్సిపాలిటీ పాలకవర్గం ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగుతోంది గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 9వ వార్డులో గత కొంతకాలంగా తాగునీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని గమనించిన అ వార్డు కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ కి తెలియజేశారు తాగునీటి ఇబ్బందులకు ప్రత్యేక దృష్టి సారించి ప్రాతిపదికన బోర్ పునరుద్ధరణ పనులు బుధవారం దోమడుగులో 9వ వార్డు కౌన్సిలర్ మద్ది సోని శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ప్రజా ప్రతినిధులతో కలిసి బోరును పునరుద్ధరించి ప్రారంభించారు అనంతరం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బంది పడకూడదని వేసవి సమీపిస్తున్న తరుణంలో ఎక్కడైనా బోర్లు మరమ్మతులకు గురైతే వెంటనే మరమ్మత్తులు చేయిస్తున్నాం అని ఆయన తెలిపారు ఆ వార్డు కౌన్సిల్ మద్ది సోని శేఖర్ రెడ్డి ప్రజల చిరకాల సమస్యను పరిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించే ఇటువంటి ప్రజా ప్రతినిధులు ఉండటం వార్డు అభివృద్ధికి నిదర్శనమని స్థానికులు వార్డు ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు.. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు రాజశేఖర్ కుమార్ గౌడ్ మురళి కత్తుల రమేష్ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి హుస్సేన్ ఆకుల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు



## నూతన కాలనీల అభివృద్ధికి

# సంపూర్ణ సహకారం



**పటాన్ చెరు, పిబ్రవరి 25, (సిరి న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధి లోని నూతన కాలనీల అభివృద్ధికి ప్రణాళిక ప్రకారం నిధులు మంజూరు చేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నందన్ ప్యారడైజ్ కాలనీలో చేపట్టనున్న అంతర్గత మురుగు నీటి కాలువల నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీ లలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ శక్తి భవనానికి శంకుస్థాపన



**సదాశివపేట. ఫిబ్రవరి 25. (సిరిన్యూస్)** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి భవన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెర్రీ గల తులసి సత్యనారాయణ, వార్డు సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దన్న, ఏపీఎం, సీసీలు , మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఒగ్గు శ్రీనివాస్, డ్వాక్రా మహిళలు, నిజాంపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరీక్షల నిర్వహణపై అధికారుల దృష్టి




**మునిపల్లి, ఫిబ్రవరి 25 (సిరి న్యూస్):** బుధేర గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని మునిపల్లి తహసీల్దార్ ఏ. రంగా రావు పరిశీలించారు.పరీక్షల నిర్వహణ విధానాన్ని తనిఖీ చేసి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కళాశాల సిబ్బందికి సూచించారు.మొత్తం 321 మంది విద్యార్థులకు గాను 319 మంది హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. ఒక విద్యార్థి ఐదు నిమిషాలు ఆలస్యంగా కేంద్రానికి చేరుకోగా, పై అధికారుల సూచనల మేరకు పరీక్ష రాయడానికి అనుమతి ఇచ్చినట్టు తెలిపారు.ఈ పరిశీలనలో కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ రమేష్, ఆర్ఐ సుభాష్, గ్రామ పాలనా అధికారి, ఆరోగ్య సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిన్నారం మున్సిపల్ 2 వార్డ్4 వార్డు

# చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్ పర్యటన

**జిన్నారం పిబ్రవరి 25 (సిరి న్యూస్)** జిన్నారం మున్సిపల్ లో బుధవారం చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్ తో కలిసి గ్రామంలో పర్యటించిన గ్రామ నాయకులు రెండో వార్డ్ నాలుగో వార్డ్ పర్యటించి స్వయంగా సమస్యలను తెలుసుకున్న చైర్మన్ జనార్ధన్ ముదిరాజ్ సమస్యలపై కౌన్సిలర్ ల తో కలిసి సమస్యలు వెంటనే నెరవేర్చే విధంగా అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పారిశుధ్యం మంచినీరు వీధిదీపాలు అండర్ డ్రైనేజ్ వంటి మౌలిక వసతులు ఎన్నో ఉన్నాయని వాటిని త్వరలో మా కమిటీ మీటింగ్ పెట్టుకుని నాతోటి కౌన్సిలర్లతో చర్చించి త్వరలో పరిష్కరిస్తానని జనార్ధన్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో మంద రమేష్ ముదిరాజ్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీధర్ గౌడ్,బ్రహ్మేం దర్ గౌడ్, మల్లేష్, ప్రవీణ్, నర్సింగ్ రావు నిఖిల్ గౌడ్, రెండో వార్డ్ నాలుగో వార్డ్ లకు చెందిన యువకులు వార్డు పెద్దలు పాల్గొని సమస్యలను వివరించడం జరిగింది.